https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్

ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02 సంచిక : 64 మంగళవారం 7-07-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం

Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో

నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?

అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...

మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు

9989788438, 9505485656.

## క్యూర్ పాలనా

# వ్యవస్థ సిద్ధం!

### సీఎం నేతృత్వంలో అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్

- **హైదరాబాద్ మహానగర పరిధిలోని కీలక రంగాలపై నిర్ణయాలు ఇక ఈ కౌన్సిల్‌వే**
- **అమలుకు క్యూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ**
- **మునిసిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి సారథ్యం**

**హైదరాబాద్ సిటీ, జూలై 6**

హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో అత్యంత కీలకమైన పాలనా వ్యవస్థకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. క్యూర్ అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్ , ఎగ్జిక్యూటివ్ కమిటీల ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ మేరకు క్యూర్ బిల్లులో వీటికి సంబంధించిన వివరాలు వెల్లడించింది. దీని ప్రకారం.. ఈ రెండు కమిటీలు భవిష్యత్తులో హైదరాబాద్ మహానగర అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్, విపత్తుల నిర్వహణ, విద్యుత్, తాగునీరు, రవాణా, మునిసిపల్ సేవలు వంటి కీలక రంగాలపై ఉమ్మడి నిర్ణయాలు తీసుకునే అత్యున్నత వేదికలుగా పని చేస్తాయి. క్యూర్ అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్‌కు ముఖ్యమంత్రి చైర్మన్‌గా, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సభ్యుడిగా, అదే శాఖ ముఖ్య కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి సంబంధిత శాఖల మంత్రులను ప్రత్యేక సభ్యులుగా ఆహ్వానించే అధికారం చైర్మన్‌కు ఉంటుంది. అలాగే వివిధ రంగాల నిపుణులు, అధికారులు, ఇతర ప్రముఖులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించే వెసులుబాటును కూడా బిల్లులో కల్పించారు.

**కోర్ అభివృద్ధికి దిశానిర్దేశం**

క్యూర్ పరిధిలో సమగ్ర పట్టణ పాలనకు సంబంధించిన విజన్, విధానాలు, వ్యూహాలు, ప్రాధాన్యతలను నిర్ణయించే బాధ్యత



అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్‌కు అప్పగించారు. కోర్ అర్బన్ రీజియన్ అభివృద్ధికి దీర్ఘకాలిక దిశానిర్దేశం

మిగతా 2లో...

## మోహన్‌లాల్ ఏనుగు దంతాల

# కేసులో కొత్త మలుపు

- **హైకోర్టు ముందుకు ఐటీ శాఖకు సమర్పించిన వివరాలు**
- **నాలుగు కాదు.. 10 దంతాలు, 13 కళాఖండాలున్నట్లు వెల్లడి**
- **యాజమాన్య ధ్రువీకరణ పత్రమే విచారణలో కీలక అంశం**



**కొచ్చి, జూలై 6**

మలయాళ సూపర్ స్టార్, పద్మభూషణ్ మోహన్‌లాల్‌కు సంబంధించిన ఏనుగు దంతాల అక్రమ నిల్వ కేసు కేరళ హైకోర్టులో కొత్త మలుపు తిరిగింది. గతంలో ఆయన ఆదాయపు పన్ను శాఖకు సమర్పించిన వాలంటరీ డిస్క్లోజర్ పత్రాలు తాజాగా కోర్టు ముందుకు రావడంతో కేసులో కొత్త అంశాలు వెలుగులోకి వచ్చాయి. మోహన్‌లాల్ వద్ద కేవలం నాలుగు ఏనుగు దంతాలు మాత్రమే కాకుండా మొత్తం 10 దంతాలతో పాటు వాటితో తయారు చేసిన 13 కళాఖండాలు ఉన్నట్లు ఆ పత్రాల్లో పేర్కొన్నట్లు వెల్లడైంది. 2011 జూన్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు మోహన్‌లాల్ నివాసం, కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొచ్చిలోని ఆయన నివాసంలో నాలుగు ఏనుగు దంతాలను అధికారులు గుర్తించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం అవసరమైన అనుమతులు లేకుండా ఏనుగు దంతాలను కలిగి ఉండటం నేరంగా పరిగణించడంతో కేరళ అటవీ శాఖ ఆయనపై కేసు నమోదు చేసింది. అప్పటి నుంచి ఈ కేసు న్యాయస్థానంలో విచారణలో ఉంది. తాజాగా కోర్టులో సమర్పించిన పత్రాల ప్రకారం మోహన్‌లాల్ తన వద్ద ఉన్న మొత్తం 10 ఏనుగు దంతాలు, వాటితో తయారైన 13 కళాఖండాల వివరాలను స్వచ్ఛందంగా ఆదాయపు పన్ను శాఖకు వెల్లడించినట్లు తెలిసింది.

## హమాలీల సమస్యలు పరిష్కరించడం

# మా బాధ్యత: కేటీఆర్..

- **రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా**
- **రైతులకు నీరు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శ**
- **హమాలీల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంటుందని హామీ**

**హైదరాబాద్, జూలై 6**

హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో జరిగిన 18వ హమాలీ యూనియన్ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన హమాలీ కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, హమాలీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హమాలీల కూలీ రేట్లను గణనీయంగా పెంచినట్లు గుర్తు చేశారు. గతంలో బస్తాకు రూ.8 మాత్రమే ఉండే రేటును రూ.26కు పెంచామని, ఐదేళ్లకోసారి కాకుండా రెండేళ్లకోసారి కూలీ రేట్ల సవరణ చేపట్టి హమాలీలకు న్యాయం చేశామని అన్నారు. హమాలీలకు ఆరోగ్య భద్రతతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద లక్ష క్యూసెక్కుల గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నా ప్రభుత్వం పంపులను ప్రారంభించడం లేదని విమర్శించారు. రెండు పంపులు ప్రారంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సాగునీరు అందుతుందని తాము పదేపదే కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీఆర్ఎస్‌ను విమర్శించడంపైనే దృష్టి పెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు నీళ్లు ఇస్తే యూరియా ఇవ్వాలి, పంటలు పండితే మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సాగునీరు విడుదల చేయడం లేదని విమర్శించారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, కానీ రైతుల ప్రయోజనాలను మాత్రం విస్మరించవద్దని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం, పారిశ్రామిక రంగం, హమాలీ కార్మికులు, మిల్లు యజమానులు అందరూ సంతృప్తిగా ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగిందని, రైతులు అధికంగా వరి పండించడంతో హమాలీలకు కూడా ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. ప్రస్తుతం కరువు పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే



సాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంకా రెండేళ్లలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## శ్యామా ప్రసాద్‌కు రాజ్‌నాథ్ నివాళి

- **125వ జయంతి సందర్భంగా స్మరణ**
- **సేవలను కొనియాడిన రక్షణ మంత్రి**



**న్యూఢిల్లీ, జూలై 6**

భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య బలోపేతం, జాతీయ సమగ్రత కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడు, గొప్ప విద్యావేత్త, దేశ నిర్మాణానికి అంకితమైన నాయకుడని కొనియాడారు. భారతదేశ సమైక్యతను కాపాడేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఆయన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. జాతీయ సమగ్రత సాధనలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి చిరస్మరణీయమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఆయన అవలంబించిన విలువలు, సేవా భావం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. నిర్భయ నాయకత్వం, అచంచల దేశభక్తి, నిస్వార్థ ప్రజాసేవ అనే ఆయన ఆదర్శాలు తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు దేశాన్ని మరింత బలమైన, ఐక్యమైన, స్వావలంబనతో కూడిన అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దే దిశగా స్ఫూర్తినిస్తాయని రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు.

## మహారాష్ట్రలో భారీ వర్షాలు..

### ఫ్రెండ్లీ స్పైడర్ మ్యాన్ డియో వైరల్..



2

## పుణెలో కొండచరియలు విరిగిపడి విషాదం

- **భారీ వర్షాలతో ఒకరి మృతి.. ఇద్దరు గల్లంతు**
- **ముంబై--పుణే రైళ్లకు అంతరాయం.. 16 రైళ్లు రద్దు**
- **ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

**పుణె, జూలై 6**

మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు రాష్ట్ర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వర్షాల ధాటికి నదులు, వాగులు ఉప్పొంగిపొర్లుతుండగా, పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. పుణె జిల్లాలో కొండచరియలు విరిగి పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గల్లంత వడం విషాదాన్ని నింపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సహాయక చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసింది. పుణె జిల్లా మావల్ తాలూకాలోని పటాన్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి సమీపంలోని ఇంటిపై పడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనలో ఇంట్లో ఉన్న ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తు న్నారు. సమాచారం అందుకున్న వెంటనే జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలా లను తొలగిస్తూ గల్లంతైన వారిని గుర్తించేం దుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన గాలింపు కొనసాగిస్తున్నాయి. భారీ వర్షాలు, బురద కారణంగా



సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతు న్నప్పటికీ, ఆధునిక పరికరాల సహాయంతో సహా యక సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రవాణా వ్యవస్థపై తీవ్రంగా పడింది. కర్జత్-లోనా వాలా ఘాట్ ప్రాంతంలో కొండచరి యలు విరిగిపడటంతో ముంబై--పుణే రైల్వే మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భద్రతా కారణాల దృష్ట్యా 16 రైళ్లను రద్దు చేయగా, మరికొన్ని రైళ్లను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు పాత ముంబై-పుణే జాతీయ రహదారిపై కూడా తాత్కాలికంగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

## ఎంపీలకు లోక్‌సభ సెక్రటేరియట్ కీలక హెచ్చరిక..

## ప్రధాని మోదీకి స్వాగతం పలికిన ఎఫ్-16, సుఖోయ్-30



2

నీరవ్ మోదీ అప్పగింతకు

## మార్గం సుగమం..

ఇక భారత్‌కు రప్పించడమేనా..?

# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**కోరుట్ల జులై 06**

కోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ అనూప్ రావు నివాసం లో మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పాటనికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు కస్తూరి లక్షినారాయణ మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ (6-జులై 1901-23జూన్ 1953) ఒక భారతీయ బారిస్టర్ విద్యావేత్త రాజకీయవేత్త హిందుత్వ కార్యకర్త మరియు రాష్ట్ర జాతీయ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారు కాంగ్రెస్ ను వ్యతిరేకించినప్పటికీ ఆయనను నెహ్రూ నియమించారు భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించినందుకు ప్రసిద్ధి చెందిన ఆయన హిందూ మహాసభ విడిపోయిన తర్వాత ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారత దేశ పారిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు నెహ్రూతో విభేదించిన తర్వాత లియాఖాత్ నెహ్రూ ఒప్పందానికి నిరసనగా ముఖర్జీ నెహ్రూ మంత్రివర్గం నుండి రాజీనామా చేశారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సహాయంతో ఆయన 1951లో భారతీయ జన సంఘ్ స్థాపించారు ఆయన 1943 నుండి 1946 వరకు అఖిల భారతీయ హిందూ మహాసభ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు 1953లో రాష్ట్ర సరిహద్దు దాటేందుకు ప్రయత్నించినప్పుడు ఆయనను జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు ఆయనకు గుండెపోటు వచ్చినట్లు ప్రాథమికంగా నిర్ధారించి ఆసుపత్రికి తరలించారు కానీ ఒకరోజు తర్వాత మరణించారు భారతీయ జనతా పార్టీ బిజెపి భారతీయ జనసంఘ్ వారసత్వ సంస్థ అయినందున దాని సభ్యులు ముఖర్జీని బిజెపి వ్యవస్థాపకుడిగా పరిగణిస్తారని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జగిత్యాల జిల్లా కార్యదర్శి సూదవేణి మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు గిన్నెల శ్రీకాంత్,తులసి కృష్ణ, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ మ్యాకల గణేష్ గందే నవీన్ ఉపాధ్యక్షులు రంజిత్ రావు గోనెల రాజశేఖర్ చట్పల్లి ఓం ప్రకాష్ కైరం కొండ రాజగంగారం సీనియర్ నాయకులు ఉరుమాడ్ల చరణ్ బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ధమ్మా సంతోష్ బాల్క ప్రేమ్ సాగర్ వళ్ళోజి నగేష్ దామ శ్రవణ్ తోట దుర్గా ప్రసాద్ మహిళ మోర్చా అధ్యక్షురాలు పూర్ణిమ చౌదరి,నీలి గాయిత్రి బీజేవైఎం కార్యకర్తలు కొక్కుల బలరాం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం

**మల్యాల జులై 06**

జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో పంచామృతాభిషేకం నిర్వహించి స్వామి వారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి మరియు అర్చకులు అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

# వార్డులలో పర్యటించి.. సమస్యలు పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్





**మెటుపల్లి జూలై 6**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తోందని మెటుపల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని 4వ, 17వ వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు.

ఇటీవల కురిసిన వర్షాలకు ఆయా వార్డులలో రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండి, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చైర్మన్ గారు గమనించారు. దీనిపై వెంటనే స్పందించి, వర్షపు నీరు సజావుగా సాగిపోయేలా మరియు రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో పేరుకుపో యిన మట్టిని, పూడికను తక్షణమే తొలగింపజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ: “పట్టణంలో ఎక్కడా వర్షపు నీరు నిలిచిపో కుండా, ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం. వార్డుల్లోని చిన్న చిన్న సమస్యలను కూడా ఎప్పటిక ప్పుడు పరిష్కరిస్తాం. ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు.” ఈ పర్యటన మరియు మట్టి తొలగింపు కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ పందిరి రమేష్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, శానిటరీ జవాన్ ముజీబ్ ,నరేష్ మున్సిపల్ అధికారులు పనులను పర్యవేక్షించారు. మున్సిపల్ చైర్మన్ చొరవతో సమస్య తక్షణమే పరిష్కారం కావడం పట్ల 4వ ,17వ వార్డుల ప్రజలు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# విజ్ఞాన్ స్కూల్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి : తెలంగాణ విద్యార్థి పరిషత్





**నిజామాబాద్ జులై 06**

నిజామాబాద్ జిల్లా కేంద్రం లో ఈ రోజు తెలంగాణ విద్యార్థి పరిషత్ (౧+ఫూ) ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి, అలాగే జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (గాజజుూ) గారికి బెస్ట్ (దీజుూ) పథకం కింద నిర్వహిస్తున్న విజ్ఞాన్ స్కూల్‌లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ టౌన్ ప్రెసిడెంట్ సుంకోజి అఖిల్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిన షూస్, పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రికి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే విద్యార్థులు ఉపయోగించాల్సిన నోట్‌బుక్స్‌ను స్కూల్ యాజమాన్యమే అధిక ధరలకు విక్రయిస్తూ, వాటికి ఎలాంటి రసీదులు ఇవ్వకుండా విక్రయిస్తున్నారని, వాటినే తప్పనిసరిగా కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హేమంత్ అంకుష్ , రోహన్ తదితరులు పాల్గొనారు.

# లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**ఇబ్రహీంపట్నం, జులై 06**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ, ములారాంపూర్,బర్తిపూర్,వేములకుర్తి,తిమ్మాపూర్, గొదూర్, ఇబ్రహీం పట్నం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ.6,14,000/- విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు.

# మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మెటుపల్లి జులై 06**

జగిత్యాల జిల్లామెట్‌పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్‌పల్లి పట్టణానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 29 మంది లబ్ధిదారులకు రూ.6,78,000/- విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.

# కొండగట్టులో రోడ్డు ప్రమాదం

## వ్యక్తికి గాయాలు.. కేసు నమోదు

**మల్యాల జులై 06**



తేదీ:02/07/2026 రోజున తన స్నేహితులు కలిసి తన కారులో సిరిసిల్లకు వెళ్లి పని ముగించుకొని మరలా వారి ఇంటికి జగిత్యాలకు వెళుతుండగా మార్గమధ్యలోని కొండగట్టు వద్ద గల మా ఇంటి భోజనం హోటల్ వద్దకు వారి కారు చేరుకునేసరికి వారి వెనకాల వస్తున్న కార్ దానిని నడుపుతున్న వ్యక్తి తన కారును అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి తన యొక్క కారును ఢీకొట్టగా అట్టి కారు లో ఉన్న చిట్యాల అనుశ, ప్రణీత్ సాయి లకు గాయాలు అయ్యాయని అని ఆక్సిడెంటు చేసిన కారు డ్రైవర్ వివరాలు తెలుసుకొనగా వేముల నాగరాజు విద్యానగర్, కరీంనగర్ అని తెలిసినది అని షేక్ అకీబ్ జగిత్యాల అను వ్యక్తి దరఖాస్తు ఇవ్వగా అట్టి దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే సంజయ్



**కోరుట్ల, జులై 06**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు మొత్తం 36 మంది లబ్ధిదారులకు రూపాయలు 761000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు అనారోగ్యం మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించాలి ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు లబ్ధిదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు

# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**కోరుట్ల జులై 06**

కోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ అనూప్ రావు నివాసం లో మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పాటనికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు కస్తూరి లక్షినారాయణ మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ (6-జులై 1901-23జూన్ 1953) ఒక భారతీయ బారిష్టర్ విద్యావేత్త రాజకీయవేత్త హిందుత్వ కార్యకర్త మరియు రాష్ట్ర జాతీయ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారు కాంగ్రెస్ ను వ్యతిరేకించినప్పటికీ ఆయనను నెహ్రూ నియమించారు భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించినందుకు ప్రసిద్ధి చెందిన ఆయన హిందూ మహాసభ విడిపోయిన తర్వాత ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారత దేశ పారిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు నెహ్రూతో విభేదించిన తర్వాత లియాఖాత్ నెహ్రూ ఒప్పందానికి నిరసనగా ముఖర్జీ నెహ్రూ మంత్రివర్గం నుండి రాజీనామా చేశారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సహాయంతో ఆయన 1951లో భారతీయ జన సంఘ్ స్థాపించారు ఆయన 1943 నుండి 1946 వరకు అఖిల భారతీయ హిందూ మహాసభ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు 1953లో రాష్ట్ర సరిహద్దు దాటేందుకు ప్రయత్నించినప్పుడు ఆయనను జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు ఆయనకు గుండెపోటు వచ్చినట్లు ప్రాథమికంగా నిర్ధారించి ఆసుపత్రికి తరలించారు కానీ ఒకరోజు తర్వాత మరణించారు భారతీయ జనతా పార్టీ బిజెపి భారతీయ జనసంఘ్ వారసత్వ సంస్థ అయినందున దాని సభ్యులు ముఖర్జీని బిజెపి వ్యవస్థాపకుడిగా పరిగణిస్తారని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జగిత్యాల జిల్లా కార్యదర్శి సూదవేణి మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు గిన్నెల శ్రీకాంత్,తులసి కృష్ణ, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ మ్యాకల గణేష్ గందే నవీన్ ఉపాధ్యక్షులు రంజిత్ రావు గోనెల రాజశేఖర్ చట్పల్లి ఓం ప్రకాష్ కైరం కొండ రాజగంగారం సీనియర్ నాయకులు ఉరుమాడ్ల చరణ్ బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ధమ్మా సంతోష్ బాల్క ప్రేమ్ సాగర్ వళ్ళోజి నగేష్ దామ శ్రవణ్ తోట దుర్గా ప్రసాద్ మహిళ మోర్చా అధ్యక్షురాలు పూర్ణిమ చౌదరి,నీలి గాయిత్రి బీజేవైఎం కార్యకర్తలు కొక్కుల బలరాం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం

**మల్యాల జులై 06**



జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో పంచామృతాభిషేకం నిర్వహించి స్వామి వారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి మరియు అర్చకులు అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

# వార్డులలో పర్యటించి.. సమస్యలు పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్





**మెటుపల్లి జూలై 6**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తోందని మెటుపల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని 4వ, 17వ వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు.

ఇటీవల కురిసిన వర్షాలకు ఆయా వార్డులలో రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండి, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చైర్మన్ గారు గమనించారు. దీనిపై వెంటనే స్పందించి, వర్షపు నీరు సజావుగా సాగిపోయేలా మరియు రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో పేరుకుపో యిన మట్టిని, పూడికను తక్షణమే తొలగింపజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ: "పట్టణంలో ఎక్కడా వర్షపు నీరు నిలిచిపో కుండా, ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం. వార్డుల్లోని చిన్న చిన్న సమస్యలను కూడా ఎప్పటిక ప్పుడు పరిష్కరిస్తాం. ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు." ఈ పర్యటన మరియు మట్టి తొలగింపు కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ పందిరి రమేష్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, శానిటరీ జవాన్ ముజీబ్ ,నరేష్ మున్సిపల్ అధికారులు పనులను పర్యవేక్షించారు. మున్సిపల్ చైర్మన్ చొరవతో సమస్య తక్షణమే పరిష్కారం కావడం పట్ల 4వ ,17వ వార్డుల ప్రజలు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# విజ్ఞాన్ స్కూల్‌లో జరుగుతున్న అక్రమాలపై
# విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి : తెలంగాణ విద్యార్థి పరిషత్






**నిజామాబాద్ జులై 06**

నిజామాబాద్ జిల్లా కేంద్రం లో ఈ రోజు తెలంగాణ విద్యార్థి పరిషత్ (౧+వూ) ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి, అలాగే జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (గ్రాజజూ) గారికి బెస్ట్ (దీజూు) పథకం కింద నిర్వహిస్తున్న విజ్ఞాన్ స్కూల్‌లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ టౌన్ ప్రెసిడెంట్ సుంకోజి అఖిల్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిన షూస్, పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రికి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే విద్యార్థులు ఉపయోగించాల్సిన నోట్‌బుక్స్‌ను స్కూల్ యాజమాన్యమే అధిక ధరలకు విక్రయిస్తూ, వాటికి ఎలాంటి రసీదులు ఇవ్వకుండా విక్రయిస్తున్నారని, వాటినే తప్పనిసరిగా కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హేమంత్ అంకుష్ , రోహన్ తదితరులు పాల్గొనారు.

## లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**ఇబ్రహీంపట్నం, జులై 06**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్సకొండ, ములారాంపూర్,బర్తిపూర్,వేములకుర్తి,తిమ్మాపూర్, గొదూర్, ఇబ్రహీం పట్నం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ.6,14,000/- విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు.

## మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**మెటుపల్లి జులై 06**

జగిత్యాల జిల్లామెట్‌పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్‌పల్లి పట్టణానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 29 మంది లబ్ధిదారులకు రూ.6,78,000/- విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.

## కొండగట్టులో రోడ్డు ప్రమాదం
### వ్యక్తికి గాయాలు.. కేసు నమోదు

**మల్యాల జులై 06**



తేదీ:02/07/2026 రోజున తన స్నేహితులు కలిసి తన కారులో సిరిసిల్లకు వెళ్లి పని ముగించుకొని మరలా వారి ఇంటికి జగిత్యాలకు వెళుతుండగా మార్గమధ్యలోని కొండగట్టు వద్ద గల మా ఇంటి భోజనం హోటల్ వద్దకు వారి కారు చేరుకునేసరికి వారి వెనకాల వస్తున్న కార్ దానిని నడుపుతున్న వ్యక్తి తన కారును అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి తన యొక్క కారును ఢీకొట్టగా అట్టి కారు లో ఉన్న చిట్యాల అనుశ, ప్రణీత్ సాయి లకు గాయాలు అయ్యాయని అని ఆక్సిడెంటు చేసిన కారు డ్రైవర్ వివరాలు తెలుసుకొనగా వేముల నాగరాజు విద్యానగర్, కరీంనగర్ అని తెలిసినది అని షేక్ అకీబ్ జగిత్యాల అను వ్యక్తి దరఖాస్తు ఇవ్వగా అట్టి దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు.

## ఇచ్చిన మాట నెరవేరుస్తా..
# అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..
### కార్మిక శాఖ మంత్రి వివేక్..

**రామకృష్ణపూర్, జులై 6, (మన సమాజం):**



ఇచ్చిన మాట ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు చేస్తామని రాష్ట్ర గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. మార్నింగ్ వాకింగ్ లో భాగంగా సోమావారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మంత్రి పర్యటించారు. ప్రజల నుండి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలను నుండి వచ్చిన ఆర్జీలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ వార్డులో అభివృద్ధి పనుల కొరకు నాలుగు కోట్ల 80 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. 40 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్న అమృత్ స్కిం ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్లు ఇప్పిస్తామన్నారు. తుగ్లక్ ఆలోచనతో కాలేశ్వరం ప్రాజెక్టు పుట్టిందని ఈ ప్రాజెక్టుతో రాష్ట్ర రైతాంగానికి ఓరిగిందేమీలేదని ఎద్దేవా చేశారు. మార్నింగ్ వాక్ లో మందమర్రి తహసిల్దార్ పొనకంటి సతీష్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, కౌన్సిలర్లు బీమా మల్లేష్, కూతురు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్నాల శ్రీనివాస్, డిసిసి కార్యదర్శి గోపతి బానేష్, నాయకులు పల్లె రాజు, సుధాకర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గర్వంగా చెప్పుకోలేని ఎన్నో సినిమాల్లో నటించా..

## హాట్ టాపిక్‌గా సమంత కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత టైటిల్ రోల్‌లో నటిస్తున్నచిత్రం 'మా ఇంటి బంగారం'. నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తూ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా సమంత తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను గర్వంగా చెప్పుకోలేని ఎన్నో సినిమాల్లో నటించానంది సామ్. చాలా తక్కువ టైంలోనే ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు.. ఉత్సాహంగా నా పేరును కేకలు వేస్తూ పిలవడం, నా సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూడటం మొదలుపెట్టారు. ఇదంగా చూసి నేను ఆశ్చర్యపోయాను. ఆ స్టార్‌డమ్ అనే మాయలో మునిగిపోయానని చెప్పింది సమంత. అంతేకాదు మీడియా నా గురించి రాస్తోంది. ఏడాదికి నేను ఎన్ని సినిమాల్లో నటించాననే విషయాలపైనే ఎక్కువ ఆసక్తి చూపించే దానిని అంటూ చెప్పుకొచ్చింది. హిట్ సినిమాలు, బ్లాక్ బస్టర్ సినిమాలను అందిస్తున్నప్పటికీ తాను అసలు సినిమాకు ఏం ఇస్తున్నానని ఎప్పుడూ కూడా ఆలోచించలేదని చెప్పింది. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఓ వైపు గృహిణిగా, మరోవైపు వీరవనితలాగే ఉగ్రరూపం చూపిస్తూ సాగుతున్న ట్రైలర్ సినిమాలో సామ్‌ను సరికొత్తగా చూపించబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. పెళ్లి అయిన అనంతరం పల్లెటూరికి కోడలిగా వెళ్లిన సమంతకి అక్కడ ఎదురైన సంఘటనలు ఏంటి.. తన గతం ఏంటి అనేది ఈ సినిమా కథ అని తెలుస్తుంది. ప్రముఖ దర్శకుడు సమంత భర్త రాజ్ నిడిమోర్ ఈ కథను రాయగా.. సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా పిక్చర్స్ దీనిని నిర్మిస్తోంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

# గ్లామర్‌కు గుడ్‌బై ,యాక్షన్ మోడ్‌లో కాజల్ అగర్వాల్ .. అమ్మడి స్పీడ్ మాములుగా లేదుగా..!

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. రెండు దశాబ్దాలుగా దక్షిణాది సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న కాజల్, ఇప్పుడు తన సెకండ్ ఇన్నింగ్స్‌లో పూర్తిగా భిన్నమైన పాత్రలపై దృష్టి సారిస్తోంది. గ్లామర్ రోల్స్‌కు దూరంగా ఉంటూ, కథకు ప్రాధాన్యత ఉన్న పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే కాజల్ అగర్వాల్ తొలిసారి ఓటీటీ ప్రపంచంలో అడుగుపెట్టబోతోంది. 'స్వామి రారా' ఫేమ్ దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కిస్తున్న 'విశాఖ' వెబ్ సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సిరీస్‌పై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'విశాఖ'లో కాజల్ పాత్ర ఈ సిరీస్‌కు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సమాచారం. ఒకవైపు సాధారణ గృహిణిగా కనిపించే ఆమె పాత్ర, మరోవైపు అండర్‌వల్డ్ ప్రపంచాన్ని శాసించే లేడీ డాన్‌గా మారడం కథలో కీలక మలుపుగా ఉండబోతోందని టాక్ వినిపిస్తోంది. అమాయకత్వం, ఆవేశం, శక్తివంతమైన నాయకత్వం వంటి విభిన్న భావోద్వేగాలను ఒకే పాత్రలో చూపించే అవకాశం కాజల్‌కు దక్కిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సిరీస్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గన్ పట్టుకుని శత్రువులను ఎదుర్కొనే లేడీ డాన్ అవతారంలో కాజల్ కనిపించనున్న సన్నివేశాలు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయని సమాచారం. ఇప్పటికే విడుదలైన అంతర్గత ప్రచార సమాచారం ప్రకారం, ఈ సిరీస్‌లో ఆమె కెరీర్‌లో ఇప్పటివరకు చేయని స్థాయిలో యాక్షన్ సన్నివేశాలు ఉండనున్నాయి. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, ఈ సిరీస్‌కు బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించిన సుస్మితా సేన్ 'ఆర్య' వెబ్ సిరీస్ తరహా ట్రీట్‌మెంట్ ఉండబోతోందట. అయితే కథ, పాత్రలు, కథనం పూర్తిగా కొత్తగా ఉండేలా దర్శకుడు సుధీర్ వర్మ రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్న 'విశాఖ' వెబ్ సిరీస్ జూలై లేదా ఆగస్టు నెలలో జియో హాట్‌స్టార్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. అధికారిక విడుదల తేదీపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే, కాజల్ అగర్వాల్ సినిమాల పరంగానూ బిజీగా ఉంది. నందమూరి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ఆమె కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు కలిగిస్తోంది. ఒకవైపు వెబ్ సిరీస్‌లు, మరోవైపు భారీ సినిమాలు చేస్తూ కాజల్ అగర్వాల్ తన కెరీర్‌ను కొత్త దిశగా తీసుకెళ్తోంది. ముఖ్యంగా మహిళా ప్రధాన కథలు, బలమైన పాత్రలను ఎంచుకుంటూ సెకండ్ ఇన్నింగ్స్‌లో మరింత శక్తివంతంగా ముందుకు సాగుతోంది.

# పైన ఏమీ లేకుండానే కస్తూరి శంకర్ బోల్డ్ ఫోటో షూట్..



కస్తూరి శంకర్.. ఈమె గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. బుల్లితెర నుండి వెండితెర వరకు అందరికి ఈ పేరు పరిచయమే.. ప్రస్తుతం ఈమె నటిస్తున్న గృహలక్ష్మి సీరియల్ ద్వారా బాగా పాపులర్ అయ్యింది. ఇక అప్పటి నుండి ఈమె సోషల్ మీడియాలో కూడా సందడి మొదలయ్యింది. 1990 లలోనే ఈమె హీరోయిన్ గా నటించింది.. ఇక ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో సీరియల్స్ చేస్తూ బాగానే వెనకేస్తుంది. ఇదే సమయంలో ఈమె సోషల్ మీడియాలో కేసుల యాక్టివ్ గా ఉంటూ అనవసరమైన విషయాల్లో కూడా స్పందిస్తూ ఎప్పుడు వార్తల్లో నిలుస్తుంది. ఈమె చేసే వివాదాస్పద కామెంట్స్ వల్ల ఈమె పేరు ఎప్పుడు వినిపిస్తూనే ఉంటుంది. ఇక తాజాగా ఈమె షేర్ చేసిన పిక్ ఇప్పుడు సంచలనంగా మారింది..ముందు నుండే మోడలింగ్ కెరీర్ లో సత్తా చాటిన ఈ భామ అప్పట్లోనే అందాల ఆరబోత చేసేది.. ఆ తర్వాత హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది.. తమిళ్ మాత్రమే కాదు తెలుగు, కన్నడంలో కూడా ఈమె సినిమాలు, సీరియల్స్ చేసి బాగా పాపులర్ అయ్యింది.. ఇరవై ఏళ్లకు పైగానే అన్ని భాషల్లో తనదైన సందడి చేసిన ఈమె ఇప్పుడు సీరియల్స్ తో బిజీ అయ్యింది.తాజాగా షేర్ చేసిన ఫొటోతో అందరికి మైండ్ బ్లాంక్ అయ్యేలా చేసింది.. ఇప్పుడు ఈమె వయసు 49 సంవత్సరాలు.. ఈ వయసులో కూడా ఈమె రెచ్చిపోయి అందాలు ఆరబోస్తుంది.. తాజాగా పైన నూలుపోగు కూడా లేకుండా బోల్డ్ ఫోటో షూట్ చేసింది.. ఓ చంటి బిడ్డను ఎత్తుకుని బోల్డ్ గా అన్ని కనిపించేలా ఈమె చేసిన ఫోటో షూట్ తెగ వైరల్ అవుతుంది. మదర్స్ డే సందర్భంగా ఈ ఫోటో షూట్ చేయగా దీనిని చూసినవారంతా ట్రోల్స్ చేస్తున్నారు.

# మూలాలను మరిచిపోను

పబ్బుల్లో, నైట్ పార్టీల్లో ఎంజాయ్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపే సెలబ్రిటీలు చాలామంది ఉన్నారు. కానీ మంగళూరు భామ శ్రీనిధి శెట్టి అలాంటి వాటికి పూర్తి వ్యతిరేకం. క్లబ్‌లు, పబ్‌ల కన్నా, దేవాలయాల సందర్శనలోనే ఎక్కువ ఆనందం ఉంటుందని, ఖాళీ టైమ్‌లో ఈషా ఫౌండేషన్‌కి వెళ్లి మెడిటేషన్ చేయడంలో ఉన్నంత ఆనందం మరెక్కడా దొరకదని శ్రీనిధి అంటున్నది. ఇంకా ఆమె మాట్లాడుతూ 'నా తల్లిదండ్రులు క్రమశిక్షణతో నన్ను పెంచారు. బాగా చదివించారు. యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నన్ను మోడలింగ్ సినిమాలవైపు తీసుకొచ్చింది. నేను ఈ రోజు ఎంతటి స్టార్‌ని అయినా కావచ్చు. కానీ మూలాలను మాత్రం మరిచిపోను. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సంస్కారాన్ని వదులు కోను' అంటూ చెప్పుకొచ్చింది శ్రీనిధి శెట్టి.

